

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి

## ప్రతిపక్షాల మాయ మాటలను నమ్మొద్దు

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి

మాల్, నవంబర్ 15: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మొద్దు అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన 60 మంది యువకులు వెంకట్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆయన బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లోజు జగన్‌చారి, కటుకూరి నారాయణగౌడ్, చాంద్‌పాషా, గడ్డం శేఖర్‌తో పాటు నూతనంగా పార్టీలో చేరిన వారు కృష్ణ, కొండల్, జంగయ్య, నాగరాజు, శివ, విష్ణు, శేఖర్, లక్ష్మణ్, గిరీష్, మదార్, యాదయ్య, శ్రీను ఉన్నారు.

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గిరిధర్



చింతపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గిరిధర్

మాల్, నవంబర్ 15: సీఎం కేసీఆర్ పాలన కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు నట్వ గిరిధర్ కోరారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంతో పాటు పోలేపల్లి రాంనగర్, గొల్లపల్లి, కుర్మేడ్, తీదేడు, గొడకొండ్లతో పాటు పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాలు ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లుంది మీరో ఆలోచించి ఓటేయాలని కోరారు. జగన్‌చారి, యాదయ్య, రాములు, ఖాలేద్, పి.రాజు, నారాయణ, జోగయ్య, శ్రీనుయాదవ్, పరమేష్ యాదవ్‌తో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి

- గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి

గుడిపల్లి, నవంబర్ 15 : బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సర్పంచ్ సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా శీలం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో చేరినవారిలో బండారు నాగయ్యయాదవ్ ఉన్నారు. గడ్డం కృష్ణారెడ్డి, సానగంటి రవి, పోషంరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, గోలి రవి, గడ్డం బుచ్చిరెడ్డి, నేలపట్ల సతీష్, బి.మారయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ హయాంలోనే అన్ని రంగాల అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే చీకట్లే
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- ఎమ్మెల్యే ప్రచారానికి ఘన స్వాగతం పలికిన గిరిజనులు



మైనంపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 15: అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయ పండుగలా మారిందని, ఇదంతా సీఎం కేసీఆర్ కృషి ఫలితమేనని చెప్పారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. గత పాలనలో ప్రజలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్లపైకు వచ్చేవారని గుర్తు చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నది ఒక్క తెలంగాణలో మాత్రమే అని చెప్పారు. పట్టణాలు, గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. దేవరకొండ ఖిల్లాలో రూ.5కోట్ల నిధులతో సుందరమైన పార్కును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల అంజనేయులు, ఇలియాస్, గాజుల రాజేశ్, వేములరాజు, తౌఫిక్‌ఖాద్రి, బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.

### కార్యకర్తలకు పార్టీ అండగా...

దేవరకొండరూరల్: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిచెట్టుతండా నుంచి 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఆయన బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు గుత్తా అమిత్ రెడ్డి, కిషన్‌నాయక్, వెంకటేష్‌గౌడ్, శ్రీనునాయక్, బావోజీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రగతి బాటలో తండాలు

దేవరకొండ రూరల్: సీఎం కేసీఆర్ కృషితో తండాలు ప్రగతి బాట పట్టాయని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మైనంపల్లి, శక్యతండా, మర్రిచెట్టు తండా, మడమడక, దుబ్బతండా, అమ్మటోని గూడెం, చింతబావి, తెలుగుపల్లి, మంగలోని బావి, తాటికోల్, వైదోనివంపు, కాచారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు స్థానికులు, గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తండాలను పంచాయతీలు చేయడంతో మరింత అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. పదేండ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. ఇలాంటి ప్రగతి నిరంతరం సాగాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే భవిష్యత్ అంధకారమేనని హెచ్చరించారు. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని చెప్పారు. ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న తనను ఆశీర్వదించి.. మరో సారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, కిషన్‌నాయక్, వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారు మారుపాక సురేష్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు టీవీయన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, నేనావత్ శ్రీనునాయక్, సర్పంచ్‌లు దీప్లా, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



మర్రిచెట్టుతండాలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



మైనంపల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి హాజరైన ప్రజలు

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్

చందంపేట, నవంబర్ 15: మండల సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాములునాయక్, పీఆర్ ఏఈ రాజు, ఏవో లక్ష్మతి, ఎంపీఓ జానయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పని చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి

- ఎమ్మెల్యే రవీంద్రమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 15: నిత్యం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి ఓటర్లు అండగా ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవరకొండ మున్సిపాలిటీలోని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నది సీఎం కేసీఆర్ అని ఆమె గుర్తుచేశారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో నాలుగో సారి గెలిపించాలని ఆమె కోరారు. నీల రవికుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, కృష్ణ, చేరిపల్లి జయలక్ష్మి, పొట్ట ముద్దు, మహిళలు ఉన్నారు.



దేవరకొండలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్